ప్రభాత
# కడప-అన్నమయ్య

తెలుగు వారి దినపత్రిక
# వార్త

సోమవారం 19 జనవరి 2026

## నకిలీ మద్యం కేసులో రెండో చార్జిషీట్ దాఖలు

మదనపల్లె క్రైమ్, జనవరి 18 ప్రభాతవార్త.

రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన నకిలీ మద్యం కేసులో ఎక్సైజ్ పోలీసులు రెండో చార్జిషీట్ ను దాఖలు చేశారు. గత ఎడారి అక్టోబర్ మూడో తేదీన మొలకలచెరువు మండలంలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు కనుగొన్న ఎక్సైజ్ పోలీసులు 38 మందిపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే 36 మందిని అరెస్ట్ చేయగా, తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి జయచంద్ర రెడ్డి, ఆయన బావమరిది గిరిధర్ రావులు పరారీలో ఉన్నారు. అరెస్ట్ చేసిన వారిని పలుమార్లు కషాడీకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు డిసెంబర్ నెలలో మొదటి చార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేశారు. అనంతరం శనివారం 538 పేజీలతో రెండవ చార్జ్ షీట్ తంబళ్లపల్లి కోర్టులో దాఖలు చేశారు. రెండవ చార్జ్ షీట్ లో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రేరణతోనే ములకలచెరువులో కూడా నకిలీ మద్యం తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చార్జ్ షీట్ లో పొందుపరిచినట్లు సమాచారం. జోగి రమేశ్, జనార్ధనరావు సోదరుల ఆర్థిక లావాదేవీలు, ఫోన్ కాల్ డేటా, ముడుపులు, యూపీఐ లావాదేవీలను చార్జిషీట్లో పొందుపరిచి నట్లు సమాచారం. జోగ రమేశ్(ఏ12), జో రాము(ఏ33), అద్దేపల్లి జనార్ధనరావు (ఏ1), అద్దేపల్లి జగన్ మోహన రావు (ఏ28), కేరళకు చెందిన జిగ్నే (ఏ24) శిబు(ఏ25) నకరికంటి రవి(ఏ16), శ్రీని వాసులు రెడ్డి(ఏ23) తదితరుల పాత్రను ప్రస్తావించి నట్లు తెలిసింది.

## ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట, జనవరి 17 ప్రభాతవార్త :



రాజంపేట పట్నం ప్రధాన రహదారిలోని ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు హామీ ఇచ్చారు. ఆదివారం నూతనంగా ఏర్పడిన ఆంజనేయస్వామి ఆలయ పాలకవర్గం చైర్మన్ తలిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జగన్ మోహన్ రాజును ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి నూతన ఆలయ పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన పాలపర్వం జగన్మోహన్ సన్మానించింది ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ చైర్మన్ పబ్బిశెట్టి సుబ్రమణ్యం, టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్, పట్టణ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ అడపాల శ్రీనివాసులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రామనరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు పోదాం : మంత్రి మండిపల్లి

రాయచోటి జనవరి 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫూర్తితో మనమందరం ముందుకు పోదామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని రాయచోటి పట్టణంలోని డి అబ్బవరం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగువారి ఖ్యాతిని దేశ నలు మూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి అని ఆయన అన్నరు. తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా ఆయన అందరి మనస్సుల్లో చిరస్థాయిగా ఉండిపోయారన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని వాటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు.కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో మన ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ఆయన కృషి మరువలేనిదన్నారు. పేదల పెన్నిది,తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. అప్పట్లో రూ.2 కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడని కొనియాడారు. ఆయ అనిత కాలంలోనే తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ బాబు నందమూరి తారక రాముని ఆశయముతో, ఆచరణలతో పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. పార్టీకి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే వెన్నుముకలాంటి వారిని ఆయన కార్యకర్తలను కొనియాడారు. నాయకులు వస్తూపోతూ ఉంటారు చివరికి కార్యకర్తలే పార్టీకి వెన్నుదన్నుగా ఉంటారని ఆయన అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీకి రెండు లక్షలు సభ్యత్వాలు ఉంటే ప్రస్తుతం లోకేష్ బాబు నాయకత్వంలో ఒక కోటి 22 లక్షల పై చిలుకు సభ్యత్వాలు కలిగిన పెద్ద పార్టీగా తెలుగుదేశం పార్టీ అవతరించిందని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇప్పటికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారాన్నారు. పేదవాడు లేని ఆంధ్రప్రదేశ్ గా ప్రతి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అదే విధంగా చేయాలని ఆయన సంకల్పం గొప్పదని ఆయన ముఖ్యమంత్రిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు, టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




### తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్: సుగవాసి

తెలుగు ప్రజల గుండెల్లో నందమూరి తారకరామారావు చిర స్మరనీయుడని సుగువాసు ప్రసాద్ బాబు ఎన్టీఆర్‌ను కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా, మరియు ప్రసాద్ బాబు 50వ జన్మదినం సందర్భంగా రాయచోటి లోని దిగువ అబ్బవరం గ్రామం కమ్మపల్లె లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు.ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి లోకేష్ బాబుకి ఆయన అభినందనలు తెలిపారు.పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చి, రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతగా ఎన్టీఆర్‌ను ప్రసాద్ బాబు కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.



## నేడు మదనపల్లె కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ వేదిక

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించేందుకు సోమవారం ఉదయం 10గంటల నుండి ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు జిల్లా కేంద్రం మదనపల్లెతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహించే పిజిఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్జీదారులు మీకోసం.ఏపి.జిఓటి.ఇన్ వెబ్‌సైట్‌ను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించి సమాచారన్ని తెలుసుకునేందుకు 1100నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

### వెలిగల్లు ప్రాజెక్టు నుంచి అవకాశం ఉన్న

# ప్రతి చెరువుకు నీరు

- అక్రమాలపై కఠినచర్యలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్‌కుమార్ నల్లపరెడ్డి

గాలివీడు, జనవరి 18(ప్రభాతవార్త):



వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల్లో నీరు అందే అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పలుమార్లు ఆదేశించినట్లు వెలిగల్లు ప్రాజెక్టు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్‌కుమార్ నల్లపరెడ్డి తెలిపారు. మంత్రి స్వయంగా ఆగస్టు 3వ తేదీన వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారని, ఆయన ఆదేశాల మేరకు ఆగస్టు 3 నుంచి ఇప్పటివరకు దాదాపు 79 చెరువులు, కుంటలు, కొన్ని చెక్‌డ్యామ్‌లు సుమారు 1.40 టీఎంసీల నీటితో నింపగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు 90 శాతం నిండుగా ఉండగా రెండు సంవత్సరాలకు సరిపడా నీటి నిల్వ ఉందని తెలిపారు. అంతేకాకుండా హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు కూడా వెలిగల్లు ప్రాజెక్టుకు చేరుతున్నందున నీటి కొరత ఏమాత్రం లేదని స్పష్టం చేవారు. మంత్రి ఆదేశాల ప్రకారం ఇకముందు కూడా అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపుతామని తెలిపారు. కావున ముందుగా తమ చెరువుకే నీరు ఇవ్వాలన్న పోటీలు, పంతాలు వద్దని, నీరు అయిపోతుందన్న భయం అవసరం లేదని రైతులు, ప్రజలకు సూచించారు. కొంత ఆలస్యం జరిగినా, నీరు వెళ్లే అవకాశం ఉన్న ప్రతిచెరువును నింపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నాయకులు, రైతులు అందరూ సంయమనం పాటించి ప్రాజెక్టు అధికారులకు సహకరించాలని కోరారు. అయితే కొందరు వ్యక్తులు అనధికారంగా నీటిని మళ్లించడం, ప్రాజెక్టు గేట్లకు నష్టం కలిగించడం, కాలువలకు గండ్లు కొట్టడం వంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించవద్దని మంత్రి స్పష్టం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇకపై అక్రమంగా నీటిని మళ్లించే వారు ప్రాజెక్టు గేట్లు, కాలువలకు నష్టం కలిగించే వారు అలాగే వారికి సహకరించే జేసీబీ, హిటాచీ యజమానులపై కూడా చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రబుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం, ప్రభుత్వ అధికారుల విది నిర్వహణను అడ్డుకోవడం బెయిల్ లేని తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు.

### వేమన సేవా సమితి ఆధ్వర్యంలో

# విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 18 ప్రబాతవార్త



19 జనవరి 2026 వేమన జయంతిని పురస్కరించుకుని ప్రొద్దుటూరు వేమన సేవా సమితి ఆధ్వర్యంలో 18 జనవరి 2026 ఆదివారం అనిబిసెంట్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణంలోని పుట్టపర్తి నారాయణాచార్యులు ప్రథమ శ్రేణి పురపాలక శాఖ గ్రంథాలయంలో పద్య పఠనం చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రముఖ వైద్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి,వేమన సేవా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురికూటి సూర్యనారాయణ రెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డిల చేతుల మీదుగా ప్రశంసా పత్రము వేమన శతకము మరియు నగదు బహుమతులను ప్రధానం చేశారు. పద్య పఠనం పోటీలలో రమణ మహర్షి హై స్కూల్ విద్యార్థిని టీ వెంకట వైష్ణవి శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థి జి వేద విశ్వాస్, శ్రీ సాయి రవీంద్ర స్కూల్ విద్యార్థిని వి చైతన్య ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు చిత్రలేఖనం పోటీలలో టీవీఆర్ హైస్కూల్ విద్యార్థి కే మహిదర్ రెడ్డి, గౌతమ్ హైస్కూల్ విద్యార్థినులు పి షణ్ముఖ, రిషిత,ఏం చేతనలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్రశంసాపత్రము, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేమన ప్రజాకవి అని వేమన పద్యాలు నాటితరం నేటితరం భావితరాలకు కూడా ఆచరణీయం, మార్గదర్శనీయం సమాజ సంస్కరణకు మూలమైనవని అటువంటి మహనీయుల స్మారకార్థం వేమన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థులను ప్రోత్సహిస్తూ మన పూర్వీకుల ఆదర్శవంతమైన జీవిత విశేషాలు విద్యార్థుల హృదయాలలో నిక్షిప్తం చేస్తూ వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమంలో మేము భాగస్వాములం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొడంపల్లి ఉర్దూ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇమామ్ హుస్సేన్, వేమన సేవాసమితి సేవాసమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సూర్యనారాయణ రెడ్డి,గజ్జల వెంకటేశ్వర రెడ్డి,కోశాధికారి జివన్ సాయికుమార్ గ్రంథాలయ అధికారిని తిరుపతమ్మ, న్యాయ నిర్ణీతలు డ్రాయింగ్ మాస్టర్ ఎస్ నాగరాజ ఆచారి, విశ్రాంత తెలుగు పండితులు మద్దిలేటి, తెలుగు పండితులు సుధాకర్,వెంకటేశ్వర ప్రసాద్,వెంకటస్వామి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికంగా మద్యం సేవించి ఇద్దరు యువకులు మృతి

పీలేరు, కేవీపల్లె , జనవరి 18 ప్రభాతవార్త:



అధికంగా మద్యం సేవించి ఇద్దరు మృతి చెందిన సంఘటన కేవీపల్లె మండలం బండవడ్డిపల్లెలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. బండవడ్డిపల్లెకు చెందిన మణికుమార్ (32), పుష్పరాజ్ (28) సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా చెన్నై, బెంగుళూరులో ఉండేవారు. సంక్రాంతి పండుగకు ఇద్దరూ స్వగ్రామానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన శ్రావణ్, వేణు, శివమణి, అభిషేక్ తో కలసి ఆరుగురు శనివారం గ్రామ సమీపంలోని గుట్టప్రాంతంలో కూర్చుని మద్యం సేవించారు. అతిగా మద్యం సేవించడంతో మణికుమార్, పుష్పరాజ్ శనివారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇద్దరిని చికిత్సనిమిత్తం గర్నిమిట్ట పీహెచ్సీకి తరలించారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది సూచన సలహాలు మేరకు అక్కడ నుంచి పీలేరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మణికుమార్ మృతి చెందాడు. పుష్పరాజ్ ను పీలేరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వాస్పత్రికి వెళ్లాల్సిందిగా వారు సూచించారు. అక్కడి నుంచి పీలేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పుష్పరాజ్ మృతి చెందాడు. కలకడ సీఐ లక్ష్మన్న, కేవీ పల్లె, కలకడ ఎస్ఐలు వెంకట శివకుమార్. రామాంజులు, పీలేరు ఎక్సైజ్ మణికుమార్ మృతి చెందాడు. పుష్పరాజ్ ను పిలేరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రభుత్వాస్పత్రికి వెళ్లాల్సిందిగా వారు సూచించారు. అక్కడి నుంచి పీలేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పుష్పరాజ్ మృతి చెందాడు. కలకడ సీఐ లక్ష్మన్న, కేవీపల్లె, కలకడ ఎస్ఐలు వెంకట శివ కుమార్, రామాంజులు, పీలేరు ఎక్సైజ్ సుబ్బారెడ్డి మద్యం సేవించిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ పడి ఉన్న మద్యం బాటిళ్లను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

మండల తెదేపా అధ్యక్షుడు పాపుదిప్పు మల్లిఖార్జునరెడ్డి

గెలిచిన రెడ్డిపల్లె జట్టుకు రూ.3,11,116లు అందజేత

బద్వేల్ అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త :



బద్వేలు మండలంలోని గంగా నగరం క్రికెట్ మైదానంలో వారం రోజులుగా పోటాపోటీగా జరుగుతున్న దివంగత వీరారెడ్డి చారిట్రబుల్ టోర్నమెంటులో ఆదివారం రాత్రి వరకు జరిగిన తుది పోరులో రెడ్డిపల్లె జట్టు విజేతగా నిలిచారు గెలిచిన జట్టుకు ఎస్సై నాగకీర్తన ప్రధమ నగదు బహుమతి రూ. 3,11,116లను దాత మండల తెదేపా నాయకుడు మల్లిఖార్జునరెడ్డి ద్వారా అందజేసారు. అట్లూరు ఫ్రెండ్స్ జట్టు రన్నర్గా నిలిచారు. వీరికి అందాల్సిన నగదు పలు కారణాల రీత్యా దాత ఇవ్వలేదు. తృతీయ స్థానంలో నిలిచిన లింగాలకుంట జట్టుకు రూ. 1,11,116 ల చెక్కును దాత తెదేపా నాయకుడు విష్ణువర్ధన్రెడ్డి అందజేసారు.

### గెలుపొందిన ద్విచక్ర వాహనం పోలీస్ స్టేషన్కు వితరణ

అత్యధిక పరుగులు సాధించిన మనోహర్రెడ్డికి మాన్ఆఫ్ టోర్నమెంటుగా ఎంపికైనారు. ఇతనికి రూ. 1.60 లక్షల విలువైన ద్విచక్ర వాహనం దక్కించుకున్నారు. యువకుడు దక్కించుకున్న ద్విచక్ర వాహనాన్ని స్థానిక పోలీసెస్టేషన్కు వితరగా ఎస్సై నాగకీర్తనకు తాళాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జయకృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, అమర్నాథరెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, రుషికేశవ, మునిరెడ్డి, సాంబశివారెడ్డి, అల్లం వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### కోళ్ల ను తినే జంతువు కోసం బోన్ ఏర్పాటు

# బోన్ లో పడ్డ దొంగ పిల్లి

వేటగాడు కాదని తేల్చిన అటవీశాఖ

మదనపల్లెక్రైమ్, జనవరి 18 ప్రభాతవార్త.



నాటుకోళ్లను చంపి తింటున్న ఒక దొంగ పిల్లిని పట్టుకునేందుకు వేసిన బోనులో అరుదైన దొంగ పిల్లి చిక్కిన ఘటన అన్నమయ్య జిల్లాలో కలకలం రేపింది. తొలుత ఇది వేటగాళ్ల పనిగా భావించినప్పటికీ, అటవీశాఖ విచారణలో అసలు విషయం వెలుగులోకి రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హార్సిలీ కొండ బీటు పరిధిలోని కురబలకోట మండలం, పిచ్చలవాండ్లపల్లి గ్రామంలో మగ్గం నేసే శంకర అనే రైతు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా ఆయన పెంచుకుంటున్న నాటుకోళ్లను ఏదో జంతువు అర్ధరాత్రి సమయంలో చంపి తింటోంది. ఆ దొంగ పిల్లిని పట్టుకోవాలని శంకర శనివారం తన ఇంటి ఆవరణలో ఒక బోను ఏర్పాటు చేశారు. శనివారం అర్ధరాత్రి ఆ బోనులో పునుగు పిల్లి ఆకారంలో ఉన్న ఒక జంతువు చిక్కడంతో, శంకర దాన్ని వీడియో తీసి తన వాట్సాప్ స్టేటస్‌లో పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే వేటగాని ఉచ్చులో పునుగు పిల్లి అంటూ వార్తలు రావడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎఫ్ఆర్ఓ జయప్రసాద్ రావు నేతృత్వంలో ఎఫ్బీఓలు మోహనరెడ్డి, సుధాకర్ బృందం ఆదివారం ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శంకరను మదనపల్లి అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లి విచారించారు. విచారణలో బోన్లో పడ్డది పునుగు పిల్లి కాదని దొంగ పిల్లిగా గుర్తించారు. శంకర వేటగాడు కాదని, కేవలం తన కోళ్లను కాపాడుకోవడానికే బోను ఏర్పాటు చేశాడని నిర్ధారణ అయ్యింది. పట్టుబడిన జంతువును సురక్షితంగా అడవిలో వదిలిపెట్టినట్లు అధికారులు తెలిపారు. శంకర నిర్దోషి అని తేలడంతో విచారణ అనంతరం ఆయనను ఇంటికి పంపించివేశారు. అటవీ ప్రాంతానికి సమీపంలో నివసించే వారు వన్యప్రాణుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా జంతువు పట్టుబడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎఫ్ఆర్ఓ సూచించారు.

## జూదం నిర్వహణపై రాచమల్లు నీతులు హాస్యాస్పదం

టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 18 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జూదం నిర్వహణపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చెప్పే నీతులు హాస్యాస్పదంగా ఉన్నాయని టిడిపి మాజీ ఇంచార్జ్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి, ముందుగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి జూదం పై మాట్లాడటం హాస్యాస్పదంగా వుందని, గతంలో ఆయన ఎమ్మెల్యే గా, వైసీపీ అధికారంలో వున్న సమయంలో కోడిపందేలు, జూదం నిర్వహించ లేదని మాట్లాడిన ఆయన కడప జిల్లాలో జూదాన్ని ప్రవేశ పెట్టింది వైసీపీ హయాంలోనే అని గుర్తించాలన్నారు. గత వైసీపీ హయాంలో సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు కాక అష్టాచమ్మా, అంత్యాక్షరీ నిర్వహించారా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు లో స్వయంగా రాచమల్లు ఇంట్లో, ఆయన నివాసానికి సమీపంలో ఓ పాఠశాల లో జూదం నిర్వహించిన రాచమల్లు ప్రస్తుతం వాటిపై విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అదే విధంగా ఆయన ఇటీవల విలేఖరుల సమావేశంలో వన్ టౌన్ సిఐ శ్రీరామ్ ను ప్రశంసించారని, ఇదంతా కేవలం బావమరిది, మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి వన్ టౌన్ పరిధిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, టిడిపి పార్టీలో వుంటూ పోలీసులు వారికి అనుకూలంగా వ్యవహరించక పోతే ట్రాన్స్ఫర్ చేయించాలని వ్యక్తులతో ఆయనకున్న చీకటి ఒప్పందాల వలనే అని విమర్శించారు. గతంలో వారి పార్టీ అధికారంలో వుండి, ఆయన ఎమ్మెల్యే గా వున్న సమయంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ను బెదిరించిన వారిని ఎందుకు అరెస్టు చేయించలేదని, నిజాయితీగా పనిచేసే ఏఎస్పీ చక్రవర్తి ని బదిలీ చేయించడం, అప్పట్లో ప్రొద్దుటూరు టూ టౌన్ సిఐ ద్వారా ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెట్టించిన ఆయన ప్రస్తుతం టిడిపి పాలనలో పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని ఇలా రహస్య మిత్రుల కోసం రాజకీయాలు చేయడం తగదన్నారు. ఇకపై తమ పార్టీ అది నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ని విమర్శిస్తే తానూ పరూష పదజాలంతోనే విమర్శిస్తానని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకునిగా ప్రజల తరపున ప్రజా సమస్యలపైనే పోరాటం చేయాలే తప్పా ఇలాంటి చర్యల వలన ప్రజలు హర్షించరని సూచించారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం..

కడప కార్పొరేషన్, జనవరి 18 ప్రభాతవార్త:



ఆంధ్రుల అభిమానం నటుడు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆదివారం కడప నగరంలోని జడ్పీ హాల్ పక్కన ఉన్న ప్రేమాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అమీర్ బాబు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆహారంలో ఎన్టీఆర్ కు ఏ ఫలాలు ఇష్టమో వాటిని పేదలకు అందించడం మరో విశేషం. అమీర్ బాబు పేద మధ్యలో కూర్చొని సహబంతి భోజనం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మి రాజకీయ ఫలాలు ప్రజలందరికీ అందాలని పార్టీని స్థాపించి ప్రజలకు మేలు చేశారని ఆయన తెలిపారు. రాజకీయమంటే భూస్వాములు జమీందార్ల చేతుల్లోని రాజకీయవంత నడిచేదని ఎన్టీఆర్ పేద ప్రజలకు కూడా సామాజిక న్యాయం అందాలని పార్టీ పెట్టి వృద్ధులకు 25 రూపాయలు పింఛన్ మొదలై ఇప్పుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా 4000 రూపాయలు అందిస్తున్నామన్నారు. పేద బలహీన బడుగు వర్గాలకు మేలు చేయాలంటే ఒక తెలుగుదేశం పార్టీ వలనే సాధ్యమని ఆయన కొనియాడారు. సూపర్ సిక్స్ వలన ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఎలాంటి సమస్య అయినా తెలుగుదేశం పార్టీ హయాంలోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రాల్గొన్నారు బాలదాసు చీకటి చార్లెస్ నజీర్ అలీ కొండా సుబ్బయ పాల్గొన్నారు.

## ప్రతి ముస్లిం సనాతన ధర్మాన్ని పాటించాలి

**కురబలకోట జనవరి 18 ప్రభాతవార్త.**

ప్రతి ముస్లిం సనాతన ధర్మాన్ని ఆచరించాలని హజరత్ మోలానా ముఫ్తి మొహమ్మద్ సల్మాన్ సాహెబ్, హజరత్ మోలానా ముఫ్తి సయ్యద్ మాసూమ్ సాకిబ్ లు హితబోధ చేశారు. సనాతన ధర్మాన్ని ఆచరించినప్పుడే శాంతి, సౌఖ్యం లభిస్తుందన్నారు. సమాజంలో కూడా గుర్తింపు లభిస్తుందన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన కురబలకోటలో నూతన జామియా మసీదున్ని భక్తిశ్రద్ధలతో ( దువా) ప్రారంభించారు. ఈ సందర్భంగా జామియా మసీదులో వారు ధార్మికోపన్యాసం చేశారు. ముస్లిం సోదరులను ఉద్దేశించి వారు ప్రసంగిస్తూ కాలానుగుణంగా పెరుగుతున్న ముస్లింల సంఖ్యను బట్టి సౌకర్యముగా అనుకూలంగా, మసీదులను సౌలభ్యంగా నిర్మించడం సులభతరమే. ప్రతి ముస్లిం మసీదులకు విచ్చేసి ఐదు పూటల నమాజులను ఆచరించడం విద్యుక్త ధర్మ మన్నారు. ఆధ్యాత్మిక సదస్సు లో ధార్మికో ఉపన్యాసాలు విని ఇండ్లల్లో తెలియజేసి, వారిని కూడా సన్మార్గం వైపు నడుచుకునేలా చూడాలన్నారు. అంతేకాకుండా ఇలాంటి ధార్మి ఆధ్యాత్మిక , ఇస్తిమా లుకు ఉపన్యాసాలకు విచ్చేసి ప్రోత్స హించాలన్నారు. మధ్యాహ్నం మహిళలక్ను ప్రత్యేకంగా కురబల కోట మెయిన్ రోడ్డు పక్కలో ఆధ్యాత్మిక సదస్సు లు నిర్వహించారు. తెలుగు లో బయాన్ నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి కురవలకోటతో పాటు మదనపల్లి రాయచోటి తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని పాల్గొన్నారు. అనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవ శిఖరం ఎన్టీఆర్

**పులివెందుల,జనవరి18, ప్రభాత వార్త :**



తెలుగు జాతి ఆత్మగౌరవ శిఖరం ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని హెచ్ ఎల్ సి చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి,వేంపల్లి మండల ఇంచార్జి అజ్జుగుట్టు రఘునాథరెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి , వేంపల్లె మండల టీడీపీ ఇంచార్జ్ మునిరెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి, రఘునాథరెడ్డి లు మాట్లాడు తూ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశించి సంక్షేమ రాజ్య స్థాపనకు నాంది పలికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాల్గొని నివాళులర్పించారు.

## ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలన

**కడప కార్పొరేషన్, జనవరి 18 ప్రభాత వార్త**



రెండు తెలుగు రాష్ట్రాల దీని ఇస్తేమా పనులను కోపర్తిలో ఏర్పాట్లను పరిశీలించిన మాజీ డిప్యూటీ మేయర్ ఆరి పుల్ల, 28 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అబ్దుల్లా లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని రాజకీయాలను పక్కనపెట్టి మూడు రోజుల పాటు కడపలో జరిగే దీని ఇస్తేమాను ప్రతిఒక్కరు విజయవంతం చేయాలనీ కోరారు. ఈనెల 23, 24, 25 వ తేదీలలో జరగబోయే రెండు తెలుగు రాష్ట్రాల దీని ఇస్తేమా పనులను కోపర్తిలో ఏర్పాట్లు అన్ని సవ్యంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇస్తేమా కేవలం కడప కు సంబంధించింది కాదని, ఎంతో మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొనభోతున్నరన్నారు. ఈ దీని ఇస్తేమా కు సంబంధించిన పనులను గత మూడు నెలల నుంచి ఏడాతేరిపి లేకుండా పనులను వేగవంతంగా జరుగుతున్నాయాన్నారు. ప్రభుత్వ అధికారులే కాకుండా, కడప నగర ప్రజలు కూడా వాలంటరీగా పనిచేయలన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.

**తంబళ్లపల్లె జనవరి 18 ప్రభాత వార్త ః**



మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ ఘాట్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.

## ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిద్దాం

**పెద్దమండెం జనవరి 18 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిద్దామని మండల తెలుగుదేశం నాయకులు రఘురామిరెడ్డి అన్నారు ఆదివారం ఎన్టీఆర్ 30 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్టీఆర్ అమర్ హే అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రజల కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని విశ్వనాథ రెడ్డి అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు అనంతరం లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్డు పండ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో హా షిమ్ సాహెబ్ గంగాధర మహీంద్రా తదితర కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్కు నివాళులర్పించారు.

## ఎన్టిఆర్తోనే తెలుగు జాతికి గుర్తింపు

**మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**

తెలుగువారి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన ఘనత ఎన్టిఆర్కే దక్కిందంటూ ఎమ్మెల్యే షాజహాన్బాషా తెలిపారు. ఆదివారం పట్టణంలో ఎన్టిఆర్ 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టిఆర్ సర్కిల్లోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి తారకరామారావుతో తెలుగుజాతికి ఎనలేని గుర్తింపు వచ్చిందని వారు తెలిపారు. చిత్ర పరిశ్రమలో, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహరాజుగా వెలిగారన్నారు. నిమ్మనపల్లె సర్కిల్లో కూడా ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పేదలకు అన్నదానం నిర్వహించారు. ఎన్టిఆర్ను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుపుతూ సమాజాభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టౌన్బ్యాంకు చైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నవీన్చౌదరి, ఆర్కె.రామక్రిష్ణ, నాయకులు మోడెం సిద్దప్ప, ఆర్జె.వెంకటేష్, పులిమహాలక్ష్మి, నాగవేణి, జేసిబి మధు, బాబునాయుడు, రంగస్వామి నాయుడు, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్ రెడ్డప్ప,ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీకి ఎంజీఎన్ఆర్ ఈజీప పేరునే కొనసాగించాలి

**పులివెందుల , జనవరి 18 , ప్రభాతవార్త :**



ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ఉన్న ఎం జీఎన్ఆర్ఈజీఏ అనే పాత పేరునే కొనసాగించాలి అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలంలోని చిన్నకూడాల గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, ధ్రువకుమార్ రెడ్డి ,లింగాల మండలాధ్యక్షులు శివ శంకర్ రెడ్డిల అద్వర్యం లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో ఆచరణ లోకి వచ్చిన పథకానికి ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుందని అన్నారు అంతే కాకుండా ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 తేదీన బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ , కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ , వైయస్ రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారనీ, పేద బడుగు బలహీనవర్గాలకు మేలు చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం పథకాన్ని లేకుండా చేయాలని చూస్తుంది అన్నారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90!! నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10!! మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వచ్చేవి అన్నారు అది కాకుండా విబిజీ రామ్జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూ ర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తార న్నారు .ఈ కార్యక్రమంలో పులివెందుల మండలా ధ్యక్షులు శివ కళ్యాణ్ రెడ్డి,పులివెందుల నగర ఉపాధ్యక్షులు చంద్రబాబు కాంగ్రెస్ నాయకులు సాయి,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు అర్బన్ ఎస్సైగా నాగ చిరంజీవి

**బద్వేల్ అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త :**



బద్వేల్ అర్బన్ ఎస్ఐగా టి,వినాగ చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల జిల్లాలో జరిగిన ఎస్ఐల బదిలీలలో మైదుకూరు అప్గ్రేడ్ స్టేషన్ నను బద్వేలు అర్బన్ స్టేషన్ ఎస్ఐగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అర్బన్ ఎస్ఐ నాగ చిరంజీవి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు పాటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించి వారి ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తామన్నారు, పట్టణంలో ఎక్కడ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేకుండా ప్రతిష్ట పోలీస్ బందోబస్తు ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు,ఇందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు,

## ఘనంగా రామారావు 30 వర్ధంతి.

**మైదుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీని స్థాపించి, బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిగా నిలించిన మహనీయులు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పించిన తెలుగుదేశం నాయకులు రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడుకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు ,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పి రవీంద్ర,సొసైటీ చైర్మన్ పాశం మారుతి, శ్రీనివాసులు,ఆకుల క్రిష్ణయ్య, చాపాడు వై.వి సుబ్బారెడ్డి,చిగురు పాటి.సుబ్బరాయుడు, రాధా,వెంకట సుబ్బయ్య, బెల్లం.బుజ్జి, పాల మాబు,యాపరాల. లక్ష్మి నారాయణ, శీర్ల.నాగమోహన్, షరీఫ్, ప్రసాదు నియోజకవర్గ టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లయన్ మణి యాదవ్కు సన్మానం

**నందలూరు , జనవరి 18 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీకృష్ణ గీతా మందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ లయన్ కుర్ర మణి యాదవ్ను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఎమ్మార్వో నాయనపల్లి జయన్న, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ కార్యదర్శి చెంగారి రామాంజనేయులు. ఇతర వక్తలు మాట్లాడుతూ 2014 నుంచి సుమారు 12 సంవత్సరాలుగా నందలూరు మండలంలో డాక్టర్ లయన్ కుర్ర మణి యాదవ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఈ అవార్డు నందలూరు మండలానికి గర్వకారణమని తెలిపారు. మణి యాదవ్ మాట్లాడుతూ తనను సన్మానించిన జయన్న, రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. నందలూరు మండలానికి తాను రుణపడి ఉంటానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో తాటి సుబ్బరాయుడు యాదవ్, మాడపోతుల రాము, గంధం గంగాధర్, గురు ప్రసాద్, ఆంజనేయులు, గుండు సురేష్, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో విప్లవాత్మక మార్పులు

**నిమ్మనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీఫర్ రోజ్గారి ఆజివికమిషన్ గ్రామీణ పథకంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నట్లు నిమ్మనపల్లె మండల పార్టీ అధ్యక్షులు రాజన్న తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ కొత్త చట్టంలో గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారుతాయని కూలీలకు పనిదినాలను 100రోజుల నుంచి 125 రోజులకు పెంచడం శుభపరిణామం అన్నారు. జీవనోపాది మెరుగుపరిచి ఆస్థులను సృష్టించడానికి ఉంటుదని తెలిపారు.

## చెరిగి పోనిది ఘనత మరపు రానిది మమత

**చౌడేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త**



ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన ఘనత చెరిగి పోనిదనీ, ఆయన మమకారం మరపురానిదని పలువురు తేదేపా నాయకుల న్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్రెడ్డి(చిట్టి) ఆధ్వర్యంలో స్థానిక బస్టాండులో ఆయన చిత్రపటాన్నుంచి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక వ్యవస్థ కోసం రాజకీయ వ్యవస్థ వుండాలి కానీ రాజకీయ వ్యవస్థకోసం సామాజిక వ్యవస్థ ఉండరాదని నమ్మి పారదర్శక పాలనందించిన ఘనత ఎన్టీఆర్కు దక్కుతుందన్నారు. శకపురుషుడుగా కీర్తంప పడుతున్న ఎన్టీఆర్ ప్రాతఃకాల స్మరనీయుదన్నారు. తేదేపా సీనియర్ నాయకులు పూల చంద్రమౌళి, పంజానిపల్లి బాబు, వెంకట్రమణ, పవన్కుమార్, బోయకొండ సుబ్బు, నారాయణరాజు, చెంగల్రాయుడు, కుమార్రెడ్డి, ప్రభాకర్, ధర్మరాయల్, మునివెంకటప్ప, మండలంలోని తేదేపా నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## బోయకొండపై భక్తుల రద్దీ సాధారణం

**బోయకొండ(చౌడేపల్లి), జనవరి 18 ప్రభాతవార్త**

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ సాధారణంగా కనిపించింది. ఆదివారం అమావాస్య కావడంతో యాత్రీకులు కొండకు వచ్చేందుకు ఆసక్తి చూపలేదు. ఉదయాన్నే అమ్మవారికి అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, అలంకరణ గావించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం మౌళిక వసతులు సమకూర్చారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## గుండె పోటుతో తాపీ మేస్త్రీ మృతి

**చౌడేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త**



గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్దకొండామర్రికి చెందిన యనమల శ్రీనివాసులు(38) మేస్త్రీ పని చేసుకొంటూ జీవిస్తున్నాడు. ఈక్రమంలో ఆదివారం ఉదయాన్నే పనికోసం ఉపక్రమించేందుకు తయారవుతుండగా ఇంటి బయట ఒక్కసారిగా కుప్పకూలి పడ్డాడు. గుర్తించిన కుటుంబ సభ్యుల స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా అతని భార్య అనివార్య కారణాల వల్ల సంవత్సరం క్రితం నుంచి అతని నుంచి వేరుగా వుంటోంది. మృతునికి ఇంటర్ చదువుతున్న కుమార్తె, మతిస్థిమితం లేని కుమారుదున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మృతుడి మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం చేసాడు.

## తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

**సంబేపల్లి జనవరి 18 ప్రభాతవార్త**



తెలుగు ప్రజల ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి మల్లు నర్సారెడ్డిలు అన్నారు. ఆదివారం సంబేపల్లి మండలంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధింత వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు వంగమల్ల శివప్రసాద్ రెడ్డి నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కోనాసి సుబ్బరాజు యాదవ్. ఎంపీటీసీ పొత్తూరి రవీందర్ నాయుడు నారా ప్రభాకర్ నాయుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాస్ నాయుడు మట్లి వేణుగోపాల్ నాయుడు బిజెపి నాయకులు రేపన శివప్రసాద్ లతో కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించి ఘనంగా వర్ధింత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రిమ్స్సిబ్బంది, ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్



**కడప క్రైం, జనవరి 18, ప్రభాతవార్త:**

జిల్లాఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రిమ్స్ పీఎస్ సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రిమ్స్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీలో పని చేసే సెక్యూరిటీ సిబ్బందికి మరియు ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. రిమ్స్ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరిగే వారు ఉంటే గుర్తించి నిఘా ఉంచి ఎటువంటి దొంగతనాలు, మోటారు సైకిల్ దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు. ఆసుపత్రికి వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఆటో డ్రైవర్లు ఆసుపత్రికి వచ్చే వారితో అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ముఖ్యమైన సమాచారం ఉంటే అవుట్పోస్ట్ వారికి తెలపాలని సూచించారు.

## ఎన్టీఆర్ కారణజన్ముడు, తెలుగు భాషోద్ధారకుడు

**వేంపల్లి: జనవరి 18 (ప్రభాతవార్త)**

స్వర్గీయ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతిని తులసి రెడ్డి దంపతులు ఆదివారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర వినీల ఆకాశంలో, రాజకీయ రంగంలో ఆయన ఒక ధ్రువతార అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్

**వేంపల్లె:జనవరి:18:(ప్రభాత వార్త)**



తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, హాసింగ్ డైరెక్టర్ జగన్నాథరెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని వేంపల్లెలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, శివకృష్ణారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు గంగధర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ పివి రమణ, మాజీ దేవస్థానం చైర్మన్ ఎద్దుల కొండ్రాయుడు, నల్లగారి కృష్ణారెడ్డి, తక్కెల షరీఫ్, డాక్టర్ కరీముల్లా, పూల అల్లాబక్షు, పాపిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మేస్త్రీ రమణతో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ములకలచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ములకలచెరువులో తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ కన్వీనర్ పాలగిరి సిద్ధ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజలకు ఎన్నో సేవలు అందించారని పేర్కొన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో బద్వేల్కు కీలక పదవులు

**బద్వేలు ,జనవరి 18, ప్రభాతవార్త**



రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో కడప జిల్లా బద్వేల్ పట్టణానికి చెందిన జర్నలిస్టులకు కీలక పదవులు దక్కాయి. సూర్య నేటి దినపత్రిక బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి చలపాటి రవికుమార్ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అలాగే స్వతంత్ర ఛానల్లో విధులు నిర్వహిస్తున్న కొండపల్లి సుభాష్ కుమార్ను కడప జిల్లా కోఆర్డినేటర్గా, టెన్ టీవీ రిపోర్టర్ చీదెళ్ల సుబ్బారావును కడప జిల్లా అదనపు కోఆర్డినేటర్గా నియమించారు. రాష్ట్ర ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యుల సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా ఈ నియామకాలను ఆమోదించారని, రాష్ట్ర అధ్యక్షులు, కలం కౌంటర్ ఎడిటర్ చిట్టా రవికుమార్ అధ్యక్షతన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రస్థాయిలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘ నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవులు దక్కినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాటి రవికుమార్, కడప జిల్లా కోఆర్డినేటర్ కొండపల్లి సుభాష్ కుమార్, అదనపు కోఆర్డినేటర్ చీదెళ్ల సుబ్బారావు రాష్ట్ర అధ్యక్షులు చిట్టా రవికుమార్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాజకీయాలకు స్ఫూర్తి దాత ఎన్టీఆర్

**పీలేరు జనవరి 18 ప్రభాతవార్త:**

స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తి దాత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కూటమి శ్రేణులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి ఆధ్వర్యంలో విఖ్యాత గాంచిన నటసార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా కూటమి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి కోటపల్లి బాబు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు ,అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జుట్టూడకుండా జాగ్రత్తలు..



**చిన్న వయసులోనే జుట్టూడిపోవడం అన్నది ఈ మధ్య కామనైపోయింది. ఇందుకు కారణాలెన్నో. అయితే ఎవరికి గత్తలు తీసుకున్నట్లయితే జుట్టూడిపోకుండా కొంతవరకు కాపాడుకోవచ్చు. ఈ క్రమంలో జుట్టు ఆరోగ్యానికి పాటించాల్సి న కొన్ని చిట్కాల గురించి తెలుసుకుందాం..**

- శరీరానికి హెల్దీ లైఫ్స్టైల్ ఎంత అవసరమో..శిరోజాల సంరక్షణకు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలి తప్పనిసరి ఇందులో భాగంగా మంచినీళ్ల ఎకునకవగా తీసుకోఆలి. దీనివల్ల శరీరంలో నీటి స్థాయిలు పెరగడమే కాకుండా చరనమంలోని మలినాలు, వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా జుట్టుకూడా ఆరోగ్యాన్ని సంతరించుకుంటుంది. అవసరమైతే వైద్యులను సంప్రదించి విటమిన్ సప్లిమెంట్స్ తీసుకోవాలి. ఇందులోని పోషకాలు జుట్టు ఆరోగ్యంగా ఉండడానికి సహకరిస్తాయి.
- జుట్టు బాగా ఆరోగ్యంగా పెరగాలంటే క్రమం తప్పకుండా హెయిర్ను ట్రిమ్ చేసుకోవాలి.
- తలస్నానానికి బాగా వేడిగా ఉండే నీళ్లు ఉపయోగించడం వల్ల జుట్టు కుదుళ్లను నష్టం కలుగుతుంది. కాబట్టి గోరువెచ్చని నీటినే తలస్నానానికి ఉపయోగించాలి. వెంట్రుకలు దృఢత్వాన్ని సంతరాంచుకోవాలంటే స్నానం తర్వాత కండిషనర్ను రాసుకోవడం తప్పనిసరి.
- స్నానం చేసిన తర్వాత సాధ్యమైనంతవరకు జుట్టును సహజంగానే ఆరనివ్వాలి. వేడి కలిగించే హెయిర్ డ్రయర్స్ను అధికంగా వాడడం వల్ల కుదుళ్లలో దురద, అలర్జీలు జుట్టు చివర్లు చిట్లడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాగే తలస్నానం చేశాక జుట్టుకు తుడుచుకునేందుకు రెగ్యులర్ టవల్ బదులు మైక్రోఫైబర్ ర్యాపర్స్ను వినియోగిస్తే మేలు.
- తలస్నానం చేసిన వెంటనే జుట్టును దువ్వకూడదు. అలా చేస్తే వెంట్రుకలు తెగిపోవడం, ఎక్కువ జుట్టు రాలిపోవడం. వంటి సమస్యలొస్తాయి. జుట్టు దువ్వకోవడానికి కూడా మెత్తటి బ్రిజిల్స్ ఉండే దువ్వెనను ఉపయోగించడం ఉత్తమం.
- చల్లటి ప్రదేశాలకూ వెళ్లినప్పుడు ఉన్నితో తయారుచేస్తే టోపీలతో జుట్టును కవర్ చేయడం ఉత్తమం లేకపోతే చల్లటి గాలులు కురులకు నష్టం కలిగిస్తాయి.
- కేశ సౌందర్య సమస్యలన్నింటినీ దూరం చేసుకుని ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసువాలంటే మసాజ్ మించిన సాధనం లేదా కాబట్టి కనీసం వారానికోసారైనా హెయిర్ మసాజ్ చేసుకోవాలి. మసాజ్నుమించిన సాధనం లేక ఏమీ లేదు.



# సైంధవలవణం మంచిది..

**ఉప్పు వీలైనంత తగ్గంచమని పదేపదే హెచ్చరిస్తోన్న ఆహార నిపుణులు సైంధవ లవణం చాలా మంచిదని చెబుతున్నారు. పెద్ద పెద్ద చెఫ్లు ఇది ఆరోగ్యకరమని, కొన్ని వంటల్లో ప్రత్యేకంగా దీన్నే ఉపయోగించమంటున్నారు. ఇంతకీ సైంధవ లవణం ఎందుకు మంచిదో, దాని వల్ల ఏమేం లాభాలున్నాయో చూద్దాం.**

పింక్సాల్ట్లో సోడియం, క్లోరైడ్, సల్ఫర్, ఐరన్, పొటాషియం,మెగ్నీసియం, మాంగనీస్, కాపర్, జింక్లు ఉన్నాయి. మామూలు ఉప్పు వాడటం వల్ల వచ్చే అనారోగ్యాలు దీని వల్ల రావు. సైంధవలవణాన్ని ఉపయోగించడం వల్ల ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగి స్తుంది. సాధారణ ఉప్పుతో పోలిస్తే ఇందులో సోడియం పరిమాణం తక్కువ. కనుక శరీరంలో సోడియం పేరుకోదు. ఇది ఒంట్లో పేరుకున్న కొవ్వును కరిగిస్తుంది. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, జుట్టు రాలకుండా కాపాడుతుంది. శరీరంలో చేరిన అనేక రకాల సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఎనీమియాతో బాధ పడుతున్న వారికి ఎంతో మేలు చేస్తుంది. గృహచిట్కాల్లో ఇదిముందుంటుంది.

## మరణంలేని మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

చిన్నమండెం జనవరి 18 ప్రభాతవార్త:



మరణంలేని మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని టిడిపి మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప కొనియాడారు. టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి రామారావు వర్ధంతి వేడుకలను ముగిరెడ్డప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు ప్రజలకు ఆయన పూజించిన పథకాలను చేసిన అభివృద్ధిని స్మరించుకున్నారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటారని చెప్పారు. నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండలంలోని టీడీపీ నాయకుల,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయచోటిని జిల్లా కేంద్రంగానే ఉంచాలి

రాయచోటి టౌన్ జనవరి 18 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే ఉంచాలని ఆర్ఎస్ఎస్ జాతీయనాయకులు శ్యాంజీ ని కలిసి అన్నమయ్య జిల్లాకేంద్రంగా రాయచోటినే కొనసాగించే విధంగా ప్రభుత్వానికి సూచించాలని అభ్యర్థిస్తూ వినతిపత్రం సమర్పించినట్లు రాయచోటి జిల్లా సాధనసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ జులి రెడ్డి తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

గాలివీడు, జనవరి 18 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గేటు నాలుగు రోడ్ల కూడలిలో టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాలను సేవగా మలిచిన నాయకుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

సదుం జనవరి 18 ప్రభాతవార్త :



మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని సదుం బస్టాండ్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు రెడ్డి ప్రసాద్ రెడ్డి నాయకత్వంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు పాలు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కుమార్, నారాయణ గౌడ్, తేదేపా స్పోక్స్ పర్సన్ వెంకటరమణారెడ్డి, పవన్ కుమార్ భాస్కర్ రెడ్డి, వసంత్ కుమార్, కృష్ణయ్య, ఆనంద్, ఈశ్వర రెడ్డి, నాయకులు ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## స్వర్గీయ ఎన్టిఆర్ 30వ వర్ధంతి వేడుకలు

యర్రగుంట్ల జనవరి 18 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలను ఆదివారం యర్రగుంట్ల టిడిపి పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. యర్రగుంట్ల బిజెపి మండల ఇన్చార్జి మేకల జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు వ్యాపింప చేసిన నేత ఎన్టీఆర్ అని రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పి తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రజల సంక్షేమం కోసం అన్ని నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అన్నారు ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కార్యకర్తలు ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.

## వెలిగల్లు కాలువకు గండి కొడితే కఠిన చర్యలు తప్పవు

### ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్ కుమార్ నల్లపరెడ్డి.

లక్కిరెడ్డిపల్లి జనవరి 18 ప్రభాతవార్త

వెలిగల్లు ప్రాజెక్టు నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల్లో నీరు అందే అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపాలని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పలుమార్లు ఆదేశించినట్లు వెలిగల్లు ప్రాజెక్టు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భరత్ కుమార్ నల్లపరెడ్డి తెలిపారు. మంత్రి స్వయంగా ఆగస్టు 3వ తేదీన వెలిగల్లు ప్రాజెక్టు నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారని, ఆయన ఆదేశాల మేరకు ఆగస్టు 3 నుంచి ఇప్పటివరకు దాదాపు 79 చెరువులు,కుంటలు మరియు కొన్ని చెక్‌డ్యామ్‌లు సుమారు 1.40 టీఎంసీల నీటితో నింపగలిగామని వెల్లడించారు. ప్రస్తుతం వెలిగల్లు ప్రాజెక్టు 90 శాతం నిండుగా ఉండగా, రెండు సంవత్సరాలకు సరిపడా నీటి నిల్వ ఉందని తెలిపారు. అంతేకాకుండా హంద్రీ–నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలు కూడా వెలిగల్లు ప్రాజెక్టుకు చేరుతున్నందున నీటి కొరత ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. మంత్రి ఆదేశాల ప్రకారం ఇకముందు కూడా అవకాశం ఉన్న ప్రతి చెరువును తప్పనిసరిగా నింపుతామని తెలిపారు. కావున ముందుగా తమ చెరువుకే నీరు ఇవ్వాలన్న పోటీలు,పంతాలు వద్దని, నీరు అయిపోతుందన్న భయం అవసరం లేదని రైతులు, ప్రజలకు సూచించారు.కొంత ఆలస్యం జరిగినా, నీరు వెళ్లే అవకాశం ఉన్న ప్రతి చెరువును నింపడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో నాయకులు, రైతులు అందరూ సంయమనం పాటించి ప్రాజెక్టు అధికారులకు సహకరించాలని కోరారు. అయితే కొందరు వ్యక్తులు అనధికారంగా నీటిని మళ్లించడం, ప్రాజెక్టు గేట్లకు నష్టం కలిగించడం, కాలువలకు గండ్లు కొట్టడం వంటి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించవద్దని మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇకపై అక్రమంగా నీటిని మళ్లించే వారు, ప్రాజెక్టు గేట్లు, కాలువలకు నష్టం కలిగించే వారు, అలాగే వారికి సహకరించే జేసీబీ,హిటాచీ యజమానులపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం,ప్రభుత్వ అధికారుల విధి నిర్వహణను అడ్డుకోవడం బెయిల్ లేని తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు.

## నిరుపేదలకు దేవుడు స్వర్గీయ ఎన్టిఆర్

నిమ్మనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

నిరుపేదలకు స్వర్గీయ నందమూరి తారకరామారావు దేవుడని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నిమ్మనపల్లెలో బస్టాండు ప్రాంతంలో పార్టీ మండల అధ్యక్షులు రాజన్న ఏర్పాటుచేసిన ఎన్టిఆర్ 30వ వర్ధంతికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. పార్టీకి సేవ చేయడమే తమ ధ్యేయమని మదనపల్లె టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్ అన్నారు. పేదలకు కిలో బియ్యం రెండురుపాయలకు,పక్కా గృహాలు, ఆస్తిపడుచులకు ఆస్థిలో సమానహక్కు, స్లాబ్ పద్దతిలో రైతులకు విద్యుత్ సరఫరా చేయడంతో ప్రజల్లో ఎన్‌టిఆర్ నిలిచిపోయారని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రాజన్న, సింగల్‌విండో అధ్యక్షులు రమణ, మాజీ జడ్పిటిసిలు రెడ్డప్ప రెడ్డి, వసంత మునిరత్నం, సుజాత, మాజీ ఎంపిపి పారిజాత మల్లికార్జున, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమం జరిగింది.



ఎమ్మెల్యే ప్రసంగిస్తున్న దృశ్యం

## వీరవాండ్లపల్లెలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలోని వీరవాండ్లపల్లె, వంకగడ్డపల్లె, గాజులబండకురవపల్లె, పాతహరిజనవాడ, చెరువుముందరకురవపల్లె గ్రామాల్లో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ పంచాయతీ కార్యదర్శి గంగాదేవీలు గ్రామంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో అక్కడక్కడ వీధిలైట్లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి మర్రికుంటపల్లె పంచాయతీలోని అన్ని గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్‌ను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర జంగం సంక్షేమ సంఘం మరియు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ సర్పంచ్‌కు తెలిపారు. స్పందించిన సర్పంచ్ గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డు మెంబర్ ఎల్.నీలావతమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, జనవరి 18, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం రేపల్లె గ్రామంలో ఎన్టీఆర్ అభిమాని బాలకృష్ణ ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పేదవాడి కడుపు నింపడానికి అప్పట్లో తెదేపాను ఆవిర్భవించిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంగిరెడ్డి ఎన్టీఆర్ అభిమాని బాలకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కి ఘన నివాళి

సోమల జనవరి 18 (ప్రభాతవార్త)

మాజీ ముఖ్యమంత్రి సినీ నటుడు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా మండలంలో ఆదివారం ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లి లో ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అలాగే సోమల బస్టాండ్ లో దేశం కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

లక్కిరెడ్డిపల్లి : జనవరి 18 ప్రభాతవార్త



మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగు తమ్ముళ్లు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యనమల మదన్మోహన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు వెలకట్టలేనివని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచాన్ని చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## పేదల గుండెల్లో ఎన్టిఆర్ చిరస్మరణీయుడు.

కురబలకోట జనవరి 18 ప్రభాతవార్త



పేదల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచారని కురబలకోట మండల టిడిపి నాయకులు పలువురు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలం లోనిఅంగళ్లు తెట్టు నార్లపల్లి చింతమాకులపల్లి ముదివేడు గ్రామాల్లోలోని బస్టాండ్ కూడళ్ళు ఎన్టీఆర్ చిత్రపటాలను ఏర్పాటుచేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు. కామకోటి ప్రసాదరావు తిమ్మ రాయుడు పి సురేంద్ర యాదవ్ ,శెట్టి సీతారాం, వట్టి కొండ రెడ్డి శేఖర్ లు మాట్లాడుతూ తెలుగు జాతిని నలుగు దిశలో వ్యాపింపజేసి ఖ్యాతిని గడిచారని తెలిపారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగ్గా ఎల్లారెడ్డి, జంగా రాఘవరెడ్డి రుద్ర బాలకృష్ణ ,మేస్త్రీ రమణ, హోటల్ నాయుడు, శివ నారాయణ, బొగ్గు భాస్కర్, గడ్డం నరసింహులు, ముస్లిం వల్లి, రామకృష్ణ, వైజీ రమణ, ముస్కిన్ సంఖ్యలో కార్యకర్తలు అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉచిత పశువైద్య శిబిరాలు

రామసముద్రం జనవరి 18 ప్రభాతవార్త



మండలంలోని పశువైద్యాధికారి పావని ఆధ్వర్యంలో 19 నుండి 31వ తేదీ వరకు 19 పంచాయతీలలో పశువైద్యం నిర్వహించడం జరుగుతుందని ఆదివారం పశువైద్య కార్యాలయంలో ఆమె తెలిపారు, ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పాడి ఆ వులకు గర్భకోశ వ్యాధులు, దూడలకు నత్త నివారణ, బుటాక్స్ చికిత్సలు చేయబడునని పాడిపశువులకు గొర్రెలకు బీమా ఆసక్తి కలిగిన రైతులు మీ పరిధిలో ఉన్న సచివాల దగ్గరకు వెళ్లి సిబ్బందిని కలిసి భీమా నగదు నమోదు చేయాలని వారిని అడిగి తెలుసుకోవాలని ఆమె తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

రామసముద్రం జనవరి 18 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదివారం మానవతా స్వచ్చంద సేవా సంస్థ పుంగనూరు సేవా భారతి చెన్నై వారి శంకర నేత్రలయం వారి ఆధ్వర్యంలో మల్లిఖార్జున రావు, నారాయణ రెడ్డి, రవీంధ్ర నాథ్ రెడ్డి,డాక్టర్ నవీన్ వీరి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నలు మూలల నుండి అనేక మంది కంటి సమస్యలు ఉన్నవారు 115 మంది ఓపీలు పాల్గొన్నారు. వీరికి డాక్టర్ మురళి కృష్ణ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 51మందిని సెలెక్ట్ చేశారు.సెలెక్ట్ అయ్యిన శంకర నేత్రా లయం ఆసుపత్రి చెన్నై కి తీసుకువెళ్లారు, అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మూడు రోజులు పాటు వైద్యం తో పాటు ఉచిత వసతి, మరియు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈశిబిరంలో డాక్టర్ మురళి కృష్ణ, కె. మల్లిఖార్జున రావు, నారాయణ రెడ్డి,రాజశేఖర్ సుదర్శన్,రవీంధ్ర నాథ్ రెడ్డి, డాక్టర్ నవీన్, పవన్ శంకర నేత్రాలయం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వపరివర్తనతోనే విశ్వ పరివర్తన : బ్రహ్మకుమారి శాంత

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త :



ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయపు వ్యవస్థాపకుడు పితాశ్రీ బ్రహ్మ బాబా రాజయోగ విధానాన్ని విశ్వవ్యాప్తం చేసెందుకు అహర్నిషలు శ్రమించారని ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బ్రహ్మకుమారి శాంతా తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విజయనగరం వీధిలోని ఓం శాంతి భవనంలో మహిళలు శ్వేత వస్త్ర ధారులై బ్రహ్మముహూర్తసమయం లో విశ్వశాంతి కై ప్రత్యేక యోగ దాన కార్యక్రమం నిర్వహించి, బ్రహ్మ బాబా స్మృతి చిహ్నం అయిన శాంతి స్థూపానికి బ్రహ్మకుమారీలు పుష్పాలతో, జ్యోతులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శాంత మాట్లాడుతూ పితాశ్రీ బ్రహ్మ బాబా 57వ పుణ్య స్మృతి దినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అన్ని ఓం శాంతి సేవాకేంద్రాలలో జనవరి 18వ తేదిని విశ్వశాంతి దినంగా జరుపుకుంటారని తెలిపారు. లక్షలాది మంది బ్రహ్మకుమారీలకు స్ఫూర్తిదాత పితాశ్రీ బ్రహ్మ బాబా అని, గృహస్థ ధర్మానికి చెందిన ప్రాచీన రాజయోగ విధానాన్ని విశ్వవ్యాపకం చేసెందుకు అహర్నిషలు శ్రమించి, విశ్వ మానవ కళ్యాణం కోసం విశేషమైన కృషి చేసిన వారిలో పితాశ్రీ బ్రహ్మ బాబా ఒకరని తెలిపారు. స్వపరివర్తనతోనే విశ్వ పరివర్తన సాధ్యం అని బ్రహ్మ బాబా తెలిపిన బోధనలు, అనుకరణలు, రాజయోగ విధానాలు యువకులను, మహిళలను ఎంతగానో చైతన్యం పరుస్తూ వారి శ్రేష్ట జీవన విధానానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. పితాశ్రీ బ్రహ్మ బాబా అసలు పేరు దాదా లేఖ్ రాజ్ అని,1876 డిసెంబర్ 15 న అప్పటి ఉమ్మడి భారతదేశమైన సింధు హైదరాబాదులో జన్మించి, తన 60వ యేట సదాచారం, సద్భావన, సత్యాంగత్యం, దివ్య గుణ ధారణతో 1936లో 300 మంది జిజ్ఞాసువులతో ఓం మండలి పేరుతో నెలకొల్పారని, దేశ విభజన తరువాత 1951లో సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెంది రాజస్థాన్ లోని మౌంట్ ఆబుకి స్థానాంతరం గావించబడిందన్నారు. కార్యక్రమంలో జీవనజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, ఐసీఎల్ రిటైర్డ్ మేనేజర్ బాస్కరరెడ్డి, బి.కె. శాంత, సౌజన్యాలు శాంతిస్తూపానికి పుష్పాంజలి సమర్పించారు.

## ఘనంగా నందమూరి రామారావు వర్ధంతి

రామసముద్రం జనవరి 18ప్రభాతవార్త



మండలంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు జరుపుకున్నారు, గురువారం స్థానిక టిడిపి పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ మరియు నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## పెన్నానదిలోకి దూకిన మహిళ

సిద్ధవటం జనవరి 18 ప్రభాతవార్త :



పెన్నానదిలోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. మండల కేంద్రమైన సిద్ధవటం హైలెవెల్ వంతెన పైనుండి ఆదివారం సాయంత్రం కడప నగరంలోని ఎర్రముక్కపల్లి గ్రామానికి చెందిన శిరీష వంతెనపై నుండి పెన్నానదిలో దూకి ఆత్మహత్యానికి పాల్పడింది. నదిలో నీటిమట్టం తక్కువగా ఉండడంతో బ్రాహ్మణవీధి సమీపంలో సురక్షితంగా ప్రాణాలతో బయటపడింది. ఆత్మహత్యానికి పాల్పడిన మహిళా మాట్లాడుతూ వివాహమై 15 సంవత్సరాలు అయిందని తనకు బిడ్డలు పుట్టలేదని ప్రాణం మీద విరక్తి చెంది ఆత్మహత్యానికి పాల్పడ్డానని తెలిపారు. సిద్ధవటం ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు ఆత్మహత్య కు పాల్పడిన మహిళను విచారించి వారి బంధువులకు అప్పగించారు.

## పట్టణ ప్రాంతాలకు ఉపాధిహామీని విస్తరించాలి

### సిపిఎం ఇంటింటికి కార్యక్రమంలో డిమాండ్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న శ్రీనివాసులు

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

ఉపాధి హామీ చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిపిఎం నిర్వహిస్తున్న ఇంటింటికి ఉపాధి ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పట్టణంలోని విజయనగరకాలనీ, శివాజీనగర్, గొల్లపల్లె ప్రాంతాల్లో పర్యటించి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో జగనన్న ఇంటిపట్టాలు మంజూరు చేశారు కాని స్థలాలు చూపించలేదని పలువురు వాపోయారు. విజయనగర్‌కాలనీలో 10రోజులకు ఒక్కసారి నీటిసరఫరా జరుగుతోందని దీంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వారంలో మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు పనులు దొరకడం లేదని వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో భవన నిర్మాణ పనులు సన్నగిల్లడంతో వ్యవసాయ పనులే దిక్కుగా మారుతోందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పట్టణ ప్రాంతాలకు ఉపాధిహామీని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 125రోజులు పని కల్పిస్తామని చెబుతూనే ఉన్న చట్టాన్ని ఎత్తివేసేందుకు ఉపాధిహామీ గ్యారంటీ లేకుండా చేసేందుకు చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. నూతన ఉపాధి హామీ చటాటన్ని రద్దు చేసేవరకు ప్రజలు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాహిన, భారతి, రెడ్డిప్రసన్న, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకల్లో చైర్మన్ చంద్రశేఖర్

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:

కలికిరి మండలం చీకటిపల్లి పంచాయతీ రంగనాథపురంలో ఆదివారం మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి పండగ వేడుకల్లో రాష్ట్ర జంగం సంక్షేమ సంఘం మరియు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాటమరాజు సామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు వారికి సంక్రాంతి పండగ ఎంతో సంతోషాన్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎంతో దూర ప్రాంతంలో ఉన్న కుటుంబ సభ్యులు తమ సొంత గ్రామాలకు వచ్చి తమ కుటుంబ సభ్యులతో ఎంతో సంతోషంగా జరుపుకునేది సంక్రాంతి పండగ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు వాసనూరి చల్లయ్య, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ అధ్యక్షులు మున్వర్ అలీ, సీనియర్ నాయకులు కంభం వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెలుగుస్కూల్‌లో మూర్చవ్యాధి శిబిరంకు అనూహ్య స్పందన

మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :

మదనపల్లె మండలం కోళ్ళబైలు పంచాయితీ అమ్మచెరువుమిట్ట వద్ద వెలుగుసంస్థలో ఆదివారం మూర్చవ్యాధి శిబిరం నిర్వహించారు. ఈ శిభిరానికి జిబిఆర్ పౌండేషన్ బాపట్ల డాక్టర్ గోపాలం శివన్నారాయణ ఎండిడిఎంచే వెలుగు సెక్రటరీ ఎం.ఉదయమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మూర్చవ్యాధి శిబిరం నిర్వహిచారు. ఈశిభిరానికి మదనపల్లె, నిమ్మనపల్లె మండలాల నుంచి వ్యాధిగ్రస్తులు 40మందికిపైగా హాజరయ్యారు. ఈశిబిరం విజయవంతం కావడం పట్ల సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లతోపాటు వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, వార్డెన్ స్వీటి, ఏఎన్ఎం గీత తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

నందలూరు, జనవరి 18 ప్రభాతవార్త :



సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్లు అనే మహత్తర నినాదంతో ప్రజా సంక్షేమ రాజకీయాలకు సరికొత్త దిశను నిర్దేశించిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు నందలూరులో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ కూడలిలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి గంటా గోపాలకృష్ణ, సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, టీడీపీ నాయకులు గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, సయ్యద్ అమీర్, చామంచి పెంచలయ్య, ఉప్పు శెట్టి రెడ్డయ్య, ఆంజనేయులు, కుర్రామణి యాదవ్, తాటి సుబ్బరాయుడు, నారపు శెట్టి శివయ్య, మోలా, మహబూబ్ బాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## 57వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త



ప్రతి నెల మూడవ ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య హాస్పిటల్ నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు 57 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 48 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 26 మందికి ఉచితంగా ఇసిజి, 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు.డాక్టర్ హరిత 38 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి,వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## కారణజన్ముడు స్వర్గీయ ఎన్టీఆర్

ప్రొద్దుటూరు జనవరి 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు కారణజన్ముడని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా పొట్టిపాడు రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన కులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ అల్లాబకాష్, మార్తల గురివిరెడ్డి, ఆవుల రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణ,ఆవుల దస్తగిరి, జిల్లెల్ల వెంకటేష్, టంగుటూరు మోలాలి, జిల్లెల్ల శివ, బాసిరెడ్డి మధు, బాసిరెడ్డి బాలిరెడ్డి, మేస్త్రి మల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రైతు నాయకుడు ఈదుల జగన్మోహన్ రెడ్డి (కొట్టాల గ్రామం), గోపాల్ యాదవ్, దేసిరెడ్డి గురివిరెడ్డి, మేస్త్రి బాషా, గంగుల భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఆదివారం తెదేపా వ్యవస్థాపకుడు దివంగత మాజీ సీఎం నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమానికి మండలంలోని 14 పంచాయతీల నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జంగం సంక్షేమ సంఘం మరియు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కలికిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.మాలతి, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, కలికిరి మార్కెట్‌యార్డు డైరెక్టర్లు శ్రీనివాసవర్మ, రాంబాబు, పీలేరు నియోజకవర్గం తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు అగస్త్యేశ్వర్, కలికిరి మండలం తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు వాసనూరి చల్లయ్య, కలికిరి మండలం టీడీపీ మాజీ అధ్యక్షులు నిజాముద్దీన్, తెదేపా సీనియర్ నాయకులు కంభం వెంకట రమణారెడ్డి, నాయకులు రత్నమాచారి, మునాఫ్, మున్వర్ అలీ పలువురు పాల్గొన్నారు.

## గర్వించదగ్గ మహా నాయకుడు ఎన్టీఆర్

బ్రహ్మంగారిమఠం జనవరి 18 ప్రభాతవార్త



తెలుగు జాతి గర్వించదగ్గ మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు అన్నారు.నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కమ్మవారి సత్రంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలదండ వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ముదుమాల పోలిరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి,సర్పంచ్ నారాయణ, తిప్పన మాధవ నాయుడు, మలిసేని రామయ్య,శీలం నరసింహ గౌడ్,సారే రామానాయుడు,ఆది బోయిన గురయ్య, ఆవుల దస్తగిరి నాయుడు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆవుల దస్తగిరి నాయుడు,రెడ్లదిన్నె నాగ ఖాదరయ్య,ఇటుకుల ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం నాయకులు ముదుమాల పోలిరెడ్డి,ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, అన్నదాన కార్యక్రమం లో బిజెపి నాయకులు ఈశ్వరయ్య, సుధాకర్ అలాగే ఎన్టీఆర్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ



**రాయచోటి టౌన్, జనవరి 18 ప్రభాతవార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదివారం తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అప్పటికప్పుడే ఫోన్ చేసి తెలియజేయడం జరిగింది. ఆదివారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న మంత్రికు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. జిల్లాలోని అధికారులందరూ బాధితుల సమస్యలను సీరియస్‌గా తీసుకుని వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి ఆప్యాయంగా పలకరించి వారి అర్జీలను స్వీకరించి సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని బాధితులకు భరోసానిచ్చారు.

## ఎన్టీఆర్ తెలుగుదనానికి ప్రతిరూపం



**రాజంపేట, జనవరి 17 ప్రభాతవార్త:**

దేశ రాజకీయాల్లో నందమూరి తారక రామారావు ఒక సంచలనమని, తెలుగుదేశం పార్టీ భారత రాజకీయాల్లో ఒక చరిత్ర సృష్టించిందని, తెలుగుతనానికి ఆయన నిలువెత్తు ప్రతిరూపమని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక జాతీయ రహదారిలోనినందమూరి తారక రామారావు విగ్రహానికి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనమని అన్నారు. తెలుగువాడి విశ్వరూపం ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ సంఘం డైరెక్టర్ ప్రతాప్ రాజు, మార్కెట్ కమిటీచైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్,టిడిపి లీగల్ సెల్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు టీ. లక్ష్మీనారాయణ, పార్లమెంట్ అధ్యక్షురాలు అనసూయ, మాజీ జిల్లా అధ్యక్షురాలు కుసుమకుమారి,మండల పార్టీ అధ్యక్షుడు మేడికొండ రవికుమార్,మాజీ మండల అధ్యక్షులు బాపనయ్యనాయుడు , బాసినేని వెంకటేశ్వర్లు,మన్నూరు సింగిల్ విండో చైర్మన్ ముళ్ళగుర సుబ్రమణ్యం, గండికోట గుల్జార్ భాష, పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



**తంబళ్లపల్లె జనవరి 18 ప్రభాతవార్త :**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లోని శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల లో భాగంగా ఆదివారం అంకురార్పణ కార్యక్రమం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఉదయం టిటిడి ఏఈఓ గోపీనాథ్ ఆధ్వర్యంలో టీటీడీ అర్చకులు కృష్ణస్వామి, రమేష్ స్వామి ల సారథంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి అంకురార్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భక్తులు వందలాదిగా పాల్గొని స్వామివారి అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలోవెంకటేశ్వర ఆలయం సుందరీకరణ తో పాటు కోసువారిపల్లి పురవీధులు విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కృష్ణమూర్తి, నగేష్, మురళి మరియు కోసువారి పల్లి స్వామివారి భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## నీలిపల్లెలో గొబ్బెమ్మ నిమజ్జనం



**నందలూరు, జనవరి 18 ప్రభాతవార్త :**

మండలంలోని నీలిపల్లె లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన గొబ్బెమ్మ నిమజ్జన కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. గొబ్బెమ్మను ట్రాక్టర్లపై ఊరేగిస్తూ కోలాటాలు, డీజే సౌండ్స్, మేళతాళాల నడుమ గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ప్రతి ఇంటి వద్ద గొబ్బెమ్మకు గొబ్బియాలు తడుతూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం చెయ్యేరు నదిలో గొబ్బెమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పిల్లలు, యువత గొబ్బెమ్మ ముందు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. అన్నదానంలో పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై
## బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

**పీలేరు డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి**

**పీలేరు జనవరి 18 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ విద్యుత్ చార్జీల ప్రతిపాదనలపై ఈనెల 20న బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు ఏపీఎస్పీడీసీఎల్ పీలేరు డివిజన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం తెలియజేశారు. ఏ.పీ.ఈ.ఆర్.సి సమర్పించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదిక కోసం ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 22, 23 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం 27న కర్నూలులోని ఏపీ డి ఆర్ సి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని ఆయన అన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఆయన చెప్పారు. ఆయా వేదికల వద్ద వినియోగదారులు నేరుగా తమ అభిప్రాయాలను చెప్పవచ్చునని, ఆయా జిల్లాల్లోని సమీప విద్యుత్ సర్కిల్ కార్యాలయం లేదా డివిజన్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు కూడా తెలిపారు. వినియోగదారులు దీనికి ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఈ ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలు వీక్షించేలా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని ఆయన వివరించారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్



**బద్వేల్ అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30, వర్ధంతి సందర్భంగా ఆదివారం నెల్లూరు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి డిసిసి బ్యాంక్ చైర్మన్ ్నమచూరు సూర్యనారాయణ రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ గుర్తించేటట్లు చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అన్నారు, పార్టీ స్థాపించి అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజల సేవే పరమావధిగా అహర్నిశలు శ్రమించిన గొప్ప నేతని వారు ఎన్టీఆర్ సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, కొంకుల రాంబాబు, అరవ శ్రీనివాసులు రెడ్డి,చెరుకూరి రవి కుమార్, భైరవ ప్రసాద్,బీరం జయరాం రెడ్డి ,బుల్లెట్ కృష్ణారెడ్డి, గాజులపల్లి శంకర్ రెడ్డి, కొలవరి వేణుగోపాల్, స్వప్న బార్ నరసారెడ్డి, పంగాశ్రీకాంత్ రెడ్డి, పాటూరు రాధాకృష్ణారెడ్డి, బాలయ్య, ప్రసాద్ రెడ్డి, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## పాలన సంస్కరణల ప్రదాత స్వర్గీయ ఎన్టీఆర్

**ప్రొద్దుటూరు జనవరి 18 ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పాలన సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహా నేత స్వర్గీయ డాక్టర్ తారక రామారావు అని నంద్యాల వరదరాజులు రెడ్డి కొనియాడారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పొట్టిపాడు రోడ్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్వవిఖ్యాత సినీనట సార్వభౌముడు,తెలుగు ప్రజల గుండెలో శ్రీరాముడిలా ముద్ర వేసుకున్న మహోన్నతమైన వ్యక్తి సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని జీవించిన గొప్ప నాయకుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహమ్మద్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ టీడీపీ ప్రొద్దుటూరు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్ జబీబుల్లా, కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వద్ది బాలుడు, మాజీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, ఆవుల రాజశేఖర్ రెడ్డి కామిశెట్టి బాబు ఎన్టీఆర్ అభిమాని సిద్దయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కాన్సిలర్లు, పట్టణ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## బద్వేలులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**బద్వేలు, జనవరి 18, ప్రభాతవార్త**

పట్టణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి యువ నేత రితేష్ రెడ్డిలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాలసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి విజయమ్మ, రితీష్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ నాయకులు ఎన్టీఆర్ రాజకీయ, సామాజిక సేవలను స్మరించుకున్నారు. సామాన్యుడికి రాజకీయాల్లో గౌరవాన్ని కల్పించిన మహానాయకుడు ఎన్టీఆర్ అని, ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రజాసేవను కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న , ఏపిఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, ఏపీ ఆర్ డి సి డైరెక్టర్ సాధనకారి రంతు, పట్టణ అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, ఎల్ఎస్పీ డ్యామ్ చైర్మన్ ఈగ వెంకటరమణారెడ్డి, నరసింహనాయుడు, మల్లికార్జున్ రెడ్డి, టీవీఎస్ రవి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కనుమర్లపూటి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు, మండల సొసైటీ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముదుసలి భర్తకైనా తప్పని ఖైదు

### (మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనం తీర్పు)

**బద్వేలు లీగల్, జనవరి 18 ప్రభాతవార్త:**

వివరాల్లోకి వెళితే తమిళనాడు రాష్ట్రంలో ఓ భార్యను చిత్రహింసలు పెడుతున్న 85 ఏళ్ళ వృద్ధుడికి మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనం ఆరు నెలలు జైలు శిక్షను విధించింది. తన భర్త తనను శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని తమిళనాడు స్టేట్ రామనాథపురం జిల్లా పరమకుడికి కి చెందిన ఓ మహిళ స్థానిక న్యాయస్థానంలో ఫిర్యాదును దాఖలు చేస్తూ కోడలితో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, ఆ విషయమై ప్రశ్నించినందుకు తనకు తిండి పెట్టకుండా హింసించడమే కాక వేధిస్తున్నాడని ఆ ఫిర్యాదులో పేర్కొనింది. ఈ కేసులో ఆమె భర్తకు 6 నెలల జైలు శిక్ష 500 రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులను ఇచ్చింది. ఈ ఉత్తర్వులను భర్త అప్పీలు చేయగా దాఖలైన పిటీషనుపై విచారణ జరపిన పరమకుడి జిల్లా అదనపు కోర్టు "ఈ కేసులో ప్రత్యక్ష సాక్ష్యాలు లేవు" అంటూ ఆమె భర్తను నిర్దోషిగా విడుదల చేయగా ఆ తీర్పును సవాలు చేస్తూ బాధితురాలైన ఆ భార్య మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనంలో అప్పీలు చేయగా ఈ కేసులో ఐ.పి.సి. 498ఎ (క్రూయల్టీ బై హస్బండ్ ఆర్ రిలేటివ్ ఆఫ్ హస్బండ్) మరియు ది ప్రొటెక్షన్ ఆఫ్ వుమన్ ఫ్రమ్ డొమెస్టిక్ వయొలెన్స్ ఆక్టు-2005 ప్రకారమున్నూ మరియు సంబంధిత చట్టాలను ఆధారంగా చేసేకుని పూర్వా పరాలను పరిశీలించి జస్టిస్ విక్టోరియా గౌరి ధర్మాసనం ఆ అప్పీలుపై సమగ్రమైన విచారణ జరిపి "భారత సంప్రదాయం ప్రకారం వివాహం అనేది కలకాలం కొనసాగే పవిత్ర బంధం అని వృద్ధురాలైన బాధిత మహిళ కుటుంబ గౌరవాన్ని, వివాహ పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యముతో ఇంతకాలము అవమానాలను, నిర్లక్ష్యాన్ని భరించింది. గృహ హింసలు చాలా వరకు నాలుగు గోడల మధ్యే ఉంటాయని వాటికి సాక్ష్యాలు కావాలని కోరకూడదు. అంటూ ఆ విధంగా హింసిస్తున్న తన భర్తను శిక్షించాలని భార్య కోరడం ప్రతీకార చర్య కానేరదనిన్నీ, నేరస్తుడి వయస్సు అతని తప్పుడు ప్రవర్తనను సమర్ధించబోదని వృద్ధులకే అధిక బాధ్యత ఉంటుంది" అని ధర్మాసనం నొక్కి వక్కాణిస్తూ పిటీషనరు యొక్క భర్తను దోషిగా నిర్ధారిస్తూ క్రింది కోర్టు విధించిన జైలు శిక్షను, జరిమానాను సమర్ధిస్తూ మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనం ఈ తీర్పును తే. 31-10-2025 దీన వెలువరించింది.(శీర్షిక: ఇందిర ఎదిరి ధనశీలన్ ముదలియార్ సిఆర్ఎల్.ఎ(ఎమ్.డి.) నెం.17/2018: సిఆర్ఎల్.(ఎమ్.డి.) నెం.558/2021, 741/2022 అండ్ 1212/2025 )

## ప్రతి ఒక్కరూ క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వండి

**ప్రొద్దుటూరు, జనవరి 18, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. నంద్యాల కొండారెడ్డి యువసేన ఆధ్వర్యంలో యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ నిర్వహించిన మన ఊరు మన ఎమ్మెల్యే సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆదివారం అన్ని క్రీడా విభాగాలలో ఫైనల్ మ్యాచ్ లలో ఎమ్మెల్యే, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలలో పాల్గొనాలని, క్రీడల వలన శారీరక దృఢత్వం, ఆరోగ్యంతో పాటు పలు రకాల ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. క్రీడలకు వయస్సుకు సంబంధం లేదన్నారు. అదేవిధంగా యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలను విజయవంతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన మిత్ర బృందానికి, కోచ్‌లకు, క్రీడాకారులకు ధన్యవాదాలు తెలిపారు. ఫుట్ బాల్ క్రీడా విభాగంలో విన్నర్స్ అన్ స్టాపబుల్ రెబల్స్, రన్నరప్ షాడో స్ట్రైకర్స్, బాక్స్ క్రికెట్ లో కడప టీం విన్నర్స్, ప్రొద్దుటూరు టీం రన్నరప్, షటిల్ బ్యాడ్మింటన్ లో సాయి, యోగి విన్నర్స్, బాలాజీ, యోగేష్ రన్నరప్ గా నిలిచారు. కాగా వీరందరికీ మొమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు బచ్చల వీర ప్రతాప్, తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఎస్ జబీబుల్లా, నంద్యాల హరినాథరెడ్డి, ఐదో వార్డ్ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు మార్కెట్ కమిటీ సభ్యుడు వెంకటప్పగారి సుధాకర్, కోర్రపాడు రామచంద్రారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, రిటైర్డ్ ఎస్సై శంకర్, మాజీ జడ్పీటీసీ తోట మహేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ఉచిత మెగా రక్త దానం శిబిరం





**బద్వేల్ అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరావు 30,వ వర్ధంతి సందర్భంగా అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు పాపుదిపు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు నాయకులుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కొండూరు పంచాయతీ సీఎం గ్రౌండ్ ఆవరణలో ఉచిత రక్త దానం శిబిరాన్ని వారి చేతుల మీదుగా నిర్వహించారు, అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే ఇటీవల జరిగిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాదరెడ్డి, ఏపీ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ కమిషన్ డైరెక్టర్ ్నరతు, బిజెపి కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, టిడిపి మాజీ టిడిపి మండల అధ్యక్షులు బోవిల్ల అమర్నాథ్ రెడ్డి,కొత్తపు మునిరెడ్డి, బోవిళ్ళ జయ కృష్ణారెడ్డి, పొన్నవోలు సాంబశివారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మన్యం మహేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజగోపాల్ రెడ్డి, పాటూరు చిలిపి కృష్ణారెడ్డి, డిసిసి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ వెంకట సుబ్బారెడ్డి,బొవిల్ల విష్ణు వర్ధన్ రెడ్డి, అలాగే మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సీనియర్ గంగిరెడ్డి, బి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, బి. విజయసింహారెడ్డి,ఎస్ సమరసింహారెడ్డియం, కార్తీక్ రెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు, ఈ సందర్భంగా టిడిపి అట్లూరు మండల అధ్యక్షులు పాపుదిపు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని అట్లూరు మండలంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రమాదాలలో అనేకమంది రక్తం పోయి సకాలంలో రక్తం అందక చనిపోయిన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయన్నారు, అయితే రక్తదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం అవుతుందని స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి పురస్కరించుకొని అనేకమంది యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందన్నారు, అలాగే సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు పలువురికి బహుమతులను అందజేయడం జరిగింది.

## నందమూరి రామారావుకు ఘన నివాళులు

**టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ.మస్తాన్**

**మదనపల్లె, జనవరి 18 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ప్రముఖ సినీహీరో, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావుకు టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ.మస్తాన్ ఘన నివాళులర్పించారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతిని పురష్కరించుకొని పట్టణంలోని ఎన్టిఆర్‌సర్కిల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఏ.మస్తాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ సినిమా రంగంలో నటించిన ఎన్టిఆర్ తెలుగు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకున్నారని తెలిపారు. దీంతో తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్నట్లు తెలిపారు. మరోపక్క రాజకీయ రంగంలో దిగి తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఎన్టిఆర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## ఓం శాంతి భవన్లో బాబా స్మృతి దినోత్సవ వేడుకలు

**వేంపల్లి: జనవరి 18 (ప్రభాతవార్త)**

వేంపల్లెలోని ప్రజాపిత బ్రహ్మ కుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం వారి ఓం శాంతి భవన్లో ఆదివారం ప్రజాపిత బ్రహ్మాబాబా స్మృతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు విజయా,త్రివేణి,సౌమ్యలు తెలిపారు. బ్రహ్మాబాబా విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వేంపల్లె గ్రామ పంచాయతీ ఈఓ నాగభూషణం రెడ్డితో కలిసి ఆయన స్మృతి దినోత్సవంకు గుర్తుగా దీపాలు వెలిగించి బాబా ప్రతి మానవుడిలో ఉన్నారని ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాకారి మానవులు కంటికి కనిపించే భౌతిక శరీరం కాదని, మానవులు ఒక చేతన శక్తి ఆత్మ అని,నిర్వికారి మనస్సులో చెడు ఆలోచనలు లేని స్థితి అని,నిరాహంకారి మానవుడు తాను మాత్రమే చేయగలను మరియు తాను లేకుండా ఏమి జరగదు అనే అహంకార భావన నుండి విముక్తి పొందాలని బాబా చెప్పిన 3 గొప్ప మాటలను ప్రజలకు తెలిపారు. మహా మంగళ హారతి, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు.అలాగే శ్రీకృష్ణుడిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పాల్గొన్న వారందరికి తీర్థ ప్రసాదాలతో పాటు బాబా బ్రహ్మ భోజనం ఏర్పాటు చేశారు.



## రైతు సేవా కేంద్రాలకు యూరియాను సరఫరా చేయండి

**దువ్వూరు, జనవరి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలో రబి సీజన్ లో సాగు చేసిన పంటలకు డీఏపీ, యూరియా దొరకకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని అందువల్ల వ్యవసాయ శాఖ రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతు సేవా కేంద్రాలకు యూరియా, డిఏపి సరఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు. వివరాల్లోకి వెళితే.. రబి సీజన్ లో దువ్వూరు మండలంలో అన్ని గ్రామాలలో మొక్కజొన్న, మినుము, పెసర, జొన్న వంటి పంటలను సాగు చేశారు. ఈ పంటలకు ముఖ్యంగా యూరియా అవసరం ఎంతైనా ఉంది. గత 15 రోజులుగా దువ్వూరు మండలంలోని ప్రైవేట్ దుకాణాలలో ఎక్కడా కూడా యూరియా లభ్యం కాలేదు. లభ్యమైన అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారు. ఆదివారం మండలంలోని పలు దుకాణాలకు కొద్ది మేరా యూరియా నిల్వలు రాగా వాటిని 45 కేజీల బస్తా ధర 380 రూపాయాల నుండి 400 వరకు విక్రయించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 267 రూపాయలు కాగా బస్తా మీద 130 రూపాయలు ఎక్కువ తీసుకుని రైతులకు అమ్మారు. ఆ ధర చెల్లించకుంటే మా దగ్గర లేదు... మేము ఎక్కువ ధరకు కొని మీకు తెస్తున్నామని జవాబు ఇస్తున్నారు. అందువల్ల ప్రైవేట్ వ్యాపారస్తుల దోపిడీకి రైతులు గురి కాకుండా ఉండేందుకు వ్యవసాయ అధికారులు రైతు సేవా కేంద్రాలకు ఎక్కువగా డీఏపీ, యూరియాను సరఫరా చేస్తే రైతులకు ప్రయోజనం ఉంటుంది. ఆ విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ప్రైవేట్ దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై కూడా చర్యలు తీసుకోవాలి. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో రబి సీజన్లో సాగు చేసిన పంటలకు యూరియా, డిఏపి ఎరువులు అవసరం ఉన్నాయని అయితే సరఫరా కొద్దిగా తక్కువ ఉందన్నారు. ప్రస్తుతం మండలంలోని చిన్నసింగన పల్లె, అన్నపుసాత్ర పల్లె, చింతకుంట రైతు సేవా కేంద్రాల్లో 30 టన్నుల యూరియా నిల్వ ఉందని దానిని రెండు రోజుల్లో పంపిణీ చేస్తామన్నారు. అలాగే వారం చివరలో దువ్వూరు, నీలాపురం రైతుసేవా కేంద్రాలకు యూరియా వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయ శాఖ నుండి రైతు సేవా కేంద్రాలకు యూరియా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

